క్లుప్తంగా

'రెడ్ క్రాస్' భవన నిర్మాణానికి భూమి పూజ

మోత్కూర్: మండల కేంద్రంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ భవన నిర్మాణానికి సోమవారం రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ లక్ష్మీనర్సింహ రెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నారై పోచం నారాయణ ఆయన తల్లిదండ్రులు పోచం సత్తయ్యకిష్టమ్మల జ్ఞాపకార్థం సొసైటీ భవన నిర్మాణానికి 104గజాల స్థలాన్ని విరాళంగా ఇచ్చారన్నారు. అనంతరం స్థల దాతను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ మోత్కూరు మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు సత్యనాథ్, మెట్టు మంగేష్, ఉపాధ్యక్షుడు ముప్పా వెంకటరెడ్డి ,కోశాధికారి బుస్సా రవి, జిల్లా డైరెక్టర్లు ప్రభాకర్ రెడ్డి , పన్నాల శ్రీనివాసరెడ్డి, ఎస్ఎన్ చారి, ప్రతినిధులు అహ్మద్ ,అనిల్ చేపూరి ,ప్రసాద్, సూ రోజు భాస్కరాచారి, బండారు వెంకటరెడ్డి, బాధే లక్ష్మణ్ ,వెంకటేశ్వరరావు, పి.ప్రవీణ్, సోమ వెంకన్న, చల్లా వెంకటరెడ్డి, అనిల్ పలువురు రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాల్లో ముందుండాలి

యాదగిరిగుట్ట: సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ముందుండాలని మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్ రెడ్డి అన్నారు. సోమవారం యాదగిరిగుట్ట పట్టణంలోని బీసీ కాలనీలో బీఆర్ఎస్ నాయకుడు కల్యాలను సతీష్‌రాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి, పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి, నాయకులు ఆవుల సాయి, మాటూరి బాలయ్యగౌడ్, గంగసాని నవీన్‌కుమార్, ఆకుల శ్రీనివాస్, దండ్ల భాను, నర్సింగం పురుషోత్తం, యాకూబ్, తుమ్మల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత

భువనగిరి: పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత అని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మాధవీలత అన్నారు. సోమవారం పట్టణంలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో పర్యావరణ పరిరక్షణ చట్టాలపై అవగాహన సదస్సును నిర్వహించారు.అనంతరం కళాశాల ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రామానంద్, న్యాయవాది రాజశేఖర్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

చౌటుప్పల్ : మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మున్సిపల్ కమిషనర్ గుత్తా వెంకటరామ్‌రెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో సోమవారం పర్యటించారు. స్థానికులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. విద్యానగర్‌కాలనీ వాసులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఆయన వెంట మున్సిపల్ పర్యావరణ ఇంజనీర్ రేణుకుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ హనుమాన్‌ప్రసాద్, విద్యానగర్‌కాలనీ అధ్యక్షుడు మండలోజు సుభాష్‌చారి, ముత్యాల హన్మంతరెడ్డి, మాజీ అధ్యక్షుడు శంకర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, వనం రాజుపాల్గొన్నారు.

సీపీఎం ఆధ్వర్యంలో గుంతలు పూడ్చివేత



మట్టి పోసి గుంతలు పూడ్చుతున్న సీపీఎం నాయకులు

రామన్నపేట : మండలకేంద్రం నుంచి కొమ్మాయిగూడెం వెళ్లే రోడ్డుపై ఏర్పడిన గుంతలను సోమవారం సీపీఎం నాయకులు శ్రమదానం చేసి పూడ్చారు. ఈ సందర్భంగా పార్టీ మండల కమిటీ సభ్యుడు కందుల హన్మంత్ మాట్లాడుతూ రోడ్డుపై ఏర్పడిన గుంతలతో ప్రజలు ఇబ్బందులు పడుతుండడంతో పార్టీ నిధులతో గుంతలు పూడ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి మునుకుంట్ల లెనిన్, నాయకులు గొరిగె సోములు, బాలరాజు, శానగొండ రామచంద్రం, అప్పం సంతోష్, ఆముద ఆంజనేయులు, రమేష్, మల్లేశం, సత్యం, బాబుచారి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం ప్రారంభం

బొమ్మలరామారం : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కల్లూరి రామచంద్రారెడ్డి, హైదరాబాద్‌కు చెందిన హరగోపాల్ సహకారంతో ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజనాన్ని సోమవారం కళాశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి ప్రారంభించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం పెరమాండ్ల రాజు, కిశోర్, సుజాత, వెంకటలీలావతి, స్వర్ణలక్ష్మి, విజయ్ కుమార్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మైనర్‌ను పనిలో పెట్టుకున్న షాపు యజమానిపై కేసు

భూదాన్‌పోచంపల్లి: బాలుడిని పనిలో పెట్టుకున్న షాపు యజమానిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ భాస్కర్‌రెడ్డి సోమవారం తెలిపారు. భూదాన్‌పోచంపల్లి పట్టణ కేంద్రంలోని శ్రీ లక్ష్మి ఇకోఫోమ్ కారు వాషింగ్ సెంటర్‌లో ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రానికి చెందిన బాలుడు పని చేస్తున్నాడు. పోలీసులు తనిఖీ చేసి షాపు యజమాని సురేందర్‌రెడ్డిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

అలంకారప్రాయంగా క్రీడా ప్రాంగణాలు

- పిచ్చిమొక్కలతో దర్శనమిస్తున్న వైనం
- ఆట వస్తువులు లేకపోవడంతో ఆసక్తి చూపని క్రీడాకారులు



యాదగిరిగుట్ట : అంగడిబజార్‌లో బోర్డుకే పరిమితమైన క్రీడా ప్రాంగణం



గుండాల : పాచిల్లలో కంపచెట్లతో నిండిన క్రీడా ప్రాంగణం

యాదగిరిగుట్ట : యువత, విద్యార్థులకు ఆటలతో ఆరోగ్యమైన జీవితం అందించాలనే లక్ష్యంతో గత ప్రభుత్వం క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసింది. కానీ వాటి నిర్వహణ సరిగా లేకపోవడంతో క్రీడా ప్రాంగణాలు కేవలం బోర్డులకే పరిమితమయ్యాయి. యాదగిరిగుట్ట మున్సిపాలిటీలోని అంగడి బజార్‌లో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణంలో ఆట పరికరాలు లేవు. ఖాళీ స్థలంలో నాటిన క్రీడా ప్రాంగణం బోర్డు మాత్రమే కనిపిస్తుంది. దీంతో ఆటలు ఆడుకునేందుకు యువకులు, విద్యార్థులు ఆసక్తి చూపడం లేదు. అలనా, పాలనా పూర్తిగా కరువవడంతో క్రీడా ప్రాంగణం నిరుపయోగంగా మారింది. అదేవిధంగా మండలంలోని పలు గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలను గ్రామ శివారుల్లో అనువుగాని ప్రదేశాల్లో ఏర్పాటు చేయడంతో ఆక్కరకు రాకుండా పోతున్నాయి.

గుండాల : మండలంలోని 20 గ్రామాల్లో 20 క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేశారు. మండలంలోని బ్రాహ్మణపల్లి, పాచిల్ల గ్రామాల్లో గ్రామ శివారులో ఉన్న ప్రభుత్వ స్థలంలో ఏర్పాటు చేయగా.. మిగతా 18 గ్రామాల్లోని పాఠశాలల్లో ఏర్పాటు చేశారు. పాచిల్లలో నిర్మించిన క్రీడా ప్రాంగణంలో పూర్తిగా కంప చెట్లతో నిండి పోగా బ్రాహ్మణపల్లి గ్రామంలో నిర్మించిన క్రీడా ప్రాంగణాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వినియోగిస్తున్నారు. క్రీడా ప్రాంగణాల్లో కనీస వసతులు ఏర్పాటు చేయక పోవడంతో అవి నిరుపయోగంగా మారుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి క్రీడా ప్రాంగణంలో అవసరమైన క్రీడా పరికరాలు ఏర్పాటు చేసి వినియోగంలోకి తేవాలని పలువురు స్థానికులు కోరుతున్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి



రెడ్లరేపాకలో సీసీరోడ్డు నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్ రెడ్డి

వలిగొండ : గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని పలు గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం గ్రామాల అభివృద్ధిని పట్టించుకోలేదని విమర్శించారు. పేదలందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తామన్నారు. ఆయా కార్యక్రమాల్లో డీసీసీ ఉపాధ్యక్షుడు వాకిటి అనంతరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ భీమా నాయక్, శ్రీ మత్స్యగిరి ఆలయ చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ కుమార్ రెడ్డి,మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, మాజీ ఎంపీపీలు చిట్టెడి జనార్దన్ రెడ్డి, నూతి రమేష్, నాయకులు లక్ష్మారెడ్డి, కుంభం విద్యాసాగర్ రెడ్డి, తుమ్మల యుగందర్ రెడ్డి, చేగూరి మల్లేశం, చెరుకు శివయ్య, పలుసం సతీష్, నోముల మల్లేశం, చిలుగురి సత్తిరెడ్డి, బంతిని లింగయ్య, సహదేవ, పంచాయతీ రాజ్ ఏఈ సందీప్ రెడ్డి, ఎంపీఓ కేదారీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

దివీస్ సేవలు అభినందనీయం

దివీస్ పరిశ్రమ అందిస్తున్న సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని కంచెనపెల్లిలో దివీస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో దివీస్ ప్రతినిధులు కిషోర్ కుమార్, సాయి కృష్ణ, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు నిర్ణయాత్మక శక్తిగా ఎదగాలి : ఎమ్మెల్యే



సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

చౌటుప్పల్ : మహిళలు నిర్ణయాత్మక శక్తిగా ఎదగాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. మదర్ ఎడ్యూకేషన్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో కుట్టు శిక్షణ పొందిన మహిళలు, యువతులకు సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని లక్కారం గ్రామంలో నిర్వహించిన సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కష్టాలు వస్తే మహిళలు కుంగిపోవద్దని..కుటుంబ పరిస్థితులు దీనంగా ఉంటే తనను ఆశ్రయిస్తే సాయమందిస్తానన్నారు. నియోజకవర్గంలో బెల్టు దుకాణాలను మూసివేయిస్తే మహిళలు ఎంతగానో ఆనంద పడ్డారని గుర్తుచేశారు. పట్టణ కేంద్రంలో ఎకరం స్థలం కేటాయించి మహిళలకు స్కిల్ డెవలప్ సెంటర్ ఏర్పాటు చేస్తానన్నారు. అందుకు అవసరమైతే సొంతంగా రూ.5కోట్ల నిధులు అందజేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, సంస్థ నిర్వాహకురాలు సంధ్యారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, మాజీ ఎంపీపీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మాజీ వైస్‌ఎంపీపీ ఉప్పు భద్రయ్య, మాజీ సర్పంచ్‌లు పబ్బు రాజు, సుర్వి నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

రైతు సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం



యాదగిరిగుట్ట : తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

యాదగిరిగుట్ట: రైతు సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బీజేపీ పట్టణ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్ విమర్శించారు. రైతు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ గణేష్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర దాటిన రైతు డిక్లరేషన్‌ను అమలు చేయలేదన్నారు. ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య నీళ్ల ఐలయ్య కాదని, రీల్స్ ఐలయ్య అని విమర్శించారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో జిల్లా కార్యదర్శి కాదురి అచ్చయ్య, జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షుడు కిషన్ నాయక్, బీజేపీ మండల మాజీ అధ్యక్షుడు గుంటిపల్లి సత్యం, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి గోపగాని ప్రసాద్ గౌడ్, దేవరకొండ నారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి జెల్ల భానుచందర్, మండోజి నరేష్, కార్యదర్శులు సుంచు శ్రావణ్, దొమ్మాట ప్రభాకర్, పలుగుల సురేష్, ఆవుల సత్యనారాయణ, ఆలేటి కర్ణ, రాజిరెడ్డి, మహేష్ గౌడ్, సత్యనారాయణ, కొత్తపల్లి రమేష్, నరేష్, వాల్మీకి అజయ్, శివ, సాయి, ప్రవీణ్, శ్యామ్, భాను కళ్యాణ్, నాగేందర్, శ్రీనాథ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): రాష్ట్ర ప్రభుత్వం రైతు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో సోమవారం డిప్యూటీ తహసీల్దార్ ఎండీ షఫీయోద్దీన్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు అంబోజు అంజయ్య, బీజేపీ మండల అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్, నాయకులు బొట్టు అబ్బయ్య, బండారు సత్యనారాయణ, మజ్జిగ నరేష్, లోడి వెంకటయ్య, పైళ్ల ప్రశాంత్, బూడిద నరసింహ, మేడి సాగర్, గజెల్లి మధు పాల్గొన్నారు.

ఎన్నికల విధులపై బీఎల్ఓలు అవగాహన పెంచుకోవాలి



బీబీనగర్ : మాట్లాడుతున్న ఆర్డీఓ కృష్ణారెడ్డి

బీబీనగర్: ఎన్నికల విధులపై బీఎల్ఓలు అవగాహన పెంచుకోవాలని ఆర్డీఓ కృష్ణారెడ్డి అన్నారు. సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో బీఎల్ఓల నిర్వహించిన ఒక రోజు శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్యామ్‌సుందర్‌రెడ్డి, డీఎల్ఎంటీ నర్సిరెడ్డి, ఏఎల్ఎంటీ చిత్తరంజన్, నరేందర్‌రెడ్డి, భిక్షం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

తప్పులు లేని ఓటరు జాబితా సిద్ధం చేయాలి

రాజాపేట : తప్పులు లేని ఓటరు జాబితా సిద్ధం చేయాలని తహసీల్దార్ అనిత అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో మండల పరిధిలోని బీఎల్ఓలకు ఒక్క రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో శిక్షకులు హరినాథ్‌రెడ్డి, వెంకటేశం, పలువురు రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

ప్రీమియర్ పరిశ్రమలో ప్రమాదం

– ఒకరికి గాయాలు

యాదగిరిగుట్ట రూరల్: యాదగిరిగుట్ట మండలం పెద్దకందుకూరు గ్రామంలోని ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్ పరిశ్రమలో సోమవారం స్వల్ప ప్రమాదం చోటు చేసుకుంది. పరిశ్రమలోని పీఆర్‌డీసీ సెక్షన్ 2 బ్లాక్‌లో, డిఫెన్స్‌కు సంబంధించిన పదార్థాలను సోమవారం మధ్యాహ్నం సమయంలో తయారుచేస్తున్నారు. ఈ క్రమంలో తాళ్లగూడెం గ్రామానికి చెందిన గుజ్జ బాల్‌రాజ్ అనే వ్యక్తి తన సెక్షన్ రూమ్‌లో కెమికల్ పెల్లెట్‌లను మిక్సింగ్, ఫిల్లింగ్ చేస్తున్నాడు. ఈ క్రమంలో ఒక్కసారిగా కెమికల్స్ నుంచి మంటలు వచ్చాయి. దీంతో అతడి చేతులు స్వల్పంగా కాలిపోయాయి. అప్రమత్తమైన సిబ్బంది మంటలను ఆర్పివేశారు. గాయాలైన బాల్‌రాజ్‌ను హైదరాబాద్‌లోని ఆస్పత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నారు. ప్రమాదం జరిగిన సమయంలో ఈ పీఆర్‌డీసీ సెక్షన్ బ్లాక్‌లో మరో 7 మంది కార్మికులు కూడా పని చేస్తున్నారు. మిగతా ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదని పరిశ్రమ యాజమాన్యం తెలిపింది. కెమికల్ పెల్లెట్‌ల మధ్య రాపిడి జరగడం వల్ల ప్రమాదం జరిగి ఉండవచ్చని యాజమాన్యం భావిస్తోంది. పూర్తి విచారణ అనంతరం ప్రమాదం ఎలా సంభవించిందో తెలుస్తుందని కంపెనీ నిర్వాహకులు చెబుతున్నారు. ప్రీమియర్ పరిశ్రమలో వరుస ప్రమాద ఘటనలు జరుగుతుండడంతో కంపెనీ కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

హుండీని ధ్వంసం చేసి నగదు ఎత్తుకెళ్లిన దండగులు

భువనగిరి: మండలంలోని నమాత్‌పల్లి గ్రామ పరిధిలో గల పూర్ణగిరి శ్రీ సుదర్శన లక్ష్మీనర్సింహ స్వామి ఆలయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఆదివారం రాత్రి హుండీని పగులకొట్టి అందులోని నగదును చోరీ చేశారు. సోమవారం ఉదయం సిబ్బంది గుడిని తెరిచి చూడగా.. హుండీ పగులగొట్టి ఉండటంతో పోలీసులకు సమాచారం అందించారు. రూరల్ సీఐ చంద్రబాబు, ఎస్సై అనిల్‌కుమార్‌లు అక్కడకు చేరుకుని పరిశీలించారు. ఆలయ కమిటీ చైర్మన్ సురేందర్‌రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రామన్నపేటను నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలి

రామన్నపేట : రామన్నపేటను నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలని కోరుతూ నియోజకవర్గ సాధన సమితి ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ లాల్ బహదూర్‌శాస్త్రికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు రెబ్బస్ రాములు, బొడ్డుపల్లి లింగయ్య, ఎస్‌కే చాంద్, కన్నెకంటి వెంకటేశ్వరాచారి, యాదాసు లక్ష్మన్, ఎండీ ఫజల్, గంగాపురం యాదయ్య, పరిటాల రవి, గోపాల్, జెట్టి శివకుమార్, బందెల అశోక్, బత్తుల సత్తయ్య, వీరమల్ల ముత్తయ్య, గడ్డం యాదగిరి, శ్రీరామోజు నర్సింహాచారి, బొడ్డుపల్లి కాదయ్య, రాములు, బొడ్డు శంకరయ్య, రవిందర్, కృష్ణ, మ ల్లయ్య, కూనూరు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

నగదు ప్రోత్సాహకం అందజేత



విద్యార్థులను సన్మానిస్తున్న యూత్ సభ్యులు

రామన్నపేట : మండలంలోని మునిపంపుల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు సోమవారం సేవాభారతి యూత్ ఆధ్వర్యంలో నగదు ప్రోత్సహకాలు అందజేశారు. అనంతరం విద్యార్థులను సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు డి.స్వామి, మాజీ సర్పంచ్ కట్ట యాదయ్య, న్యాయవాది యాదాసు యాదయ్య, ఏలూరి రవి, తొల్పునూరి చంద్రశేఖర్, అంజిరెడ్డి, పీఎస్ ప్రధానోపాధ్యాయుడు ధర్మేందర్, మిర్యాల శ్యాంసుందర్, ప్రభాకరాచారి పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : బాసర ట్రిబుల్ ఐటీలో సీటు సాధించిన ఆలేరు బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి సమయ్యకు సోమవారం ఎస్.ఎల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ. 5వేల నగదు ప్రోత్సహకాన్ని అందజేశ్లారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఎర్ర లక్ష్మి, పౌండేషన అధ్యక్షులు సయ్యద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం



చౌటుప్పల్ : ఎమ్మార్పీఎస్ జెండా ఎగురవేస్తున్న నాయకులు



భూదాన్‌పోచంపల్లి : ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

ఆలేరురూరల్ : మండలంలోని శారాజీపేట గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ జిల్లా ఇన్‌చార్జ్ బిర్రు మహేందర్ మాదిగ, జిల్లా కో ఇన్‌చార్జీ దుప్పల్లి అనిల్‌కుమార్ మాదిగ, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు నల్లచంద్ర స్వామి, నాయకులు కందుల శంకర్, చిలుకు స్వామి, కిష్టయ్య, కంతి మహేందర్, పుట్టల కిష్టయ్య, కంతి సాయి, కంతి నాగరాజు, పుట్ట వెంకటేష్, జి.పవన్, రాజు, పెంటయ్య, పార్వతమ్మ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : మండల కేంద్రంలో సోమవారం ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నల్ల స్వామి మాదిగ, దుబ్బ దానయ్య మాదిగ, పల్లెర్ల రామ్‌చంద్రమ్ మాదిగ, సాయిని యాదగిరి, కందుల అంజయ్య, పల్లెర్ల నరసింహ, గొల్ల అరుణ్, బూడిద భాస్కర్, దుబ్బ శ్రీకాంత్, పోలెపాక గణేష్, పల్లెర్ల మనోజ్, పల్లెర్ల కిరణ్, పల్లెర్ల సాంబశివుడు, గొల్ల రుషి, నల్ల పరుశురాములు, సుక్క భిక్షపతి, పాల్గొన్నారు.

చౌటుప్పల్ : ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణమాదిగ జన్మదినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి బోయ లింగస్వామి, మండల అధ్యక్షుడు బొడ్డు శ్రావణ్‌కుమార్, బోయ రామచంద్రం, బోయ దేవేందర్, అల్మాసిపేట కిష్టయ్య, ఊదరి నర్సింహ, ఊదరి వెంకటేష్, సుక్క అర్జున్, లింగస్వామి, రాము, శ్యాంసుందర్, వెంకట్, గౌతం, శంకర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో సోమవారం ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జ్ సందెన శ్రీనివాస్, మండల, పట్టణ అధ్యక్షుడు పాంకుంట్ల బస్వయ్య, పెద్దల శ్రీనివాస్, నాయకులు పోతగల్ల దానయ్య, యాకరి నర్సింగరావు, కుక్క కుమార్, లింగస్వామి, సురేందర్, ఆయదగిరి, దయాకర్, మీసాల నర్సింహ, సుధాకర్, ప్రభాకర్, మహేశ్ పాల్గొన్నారు. ఇందిరానగర్ కాలనీలో కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పెద్దల శ్రీను, నాయకులు చెరుకు వెంకటేశ్, పోతగల్ల శ్రీను, కుక్క కుమార్, ఎడ్ల లింగస్వామి, బాలనర్సింహ, చెరుకు నరేశ్, బాలయ్య శివ, మైసయ్య, నర్సింహ, సతీష్, గణేశ్, ఐలేశ్, వంశీ, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

మోత్కూర్: మున్సిపల్ కేంద్రంలో సోమవారం ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కూరెళ్ల శ్రీరాములు, పట్టణ అధ్యక్షుడు గజ్జెల్లి వినోద్, నాయకులు పల్లె భిక్షం మాదిగ , మెంట నగేష్, ఎర్రవెల్లి నర్సయ్య మాదిగ, గజ్జెల్లి మహేష్, వడ్డేపల్లి జగన్, కూరెళ్ల యాదగిరి, కృష్ణ, ఇందిరానగర్ కిష్టయ్య, చంద్రయ్య, వెంకన్న పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీస్ వ్యవస్థాపకుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీస్ మండల అధ్యక్షుడు సురారం రాజు ప్రధాన కార్యదర్శి బాలెంల నరేష్ ,పనుమటి సతీష్, మల్లేష్, శంకర్ , మల్లయ్య ,వెంకన్న, కృష్ణ, రాజు, సుదీర్ , యాదగిరి, లింగయ్య పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లను త్వరితగతిన పూర్తిచేయాలి : కలెక్టర్



మోటకొండూర్ : ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో మాట్లాడుతున్న కలెక్టర్ హనుమంతరావు

మోటకొండూర్: ఇందిరమ్మ ఇళ్లను త్వరితగతి న పూర్తిచేయాలని కలెక్టర్ హనుమంతరావు అ న్నారు. సోమవారం మండలంలోని కదిరేణిగూడెంలో ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలు తె లుసుకున్నారు. ఇందిరమ్మ ఇళ్లు నిర్మించే వారికి ఇసుక తక్కువ ధరకు వచ్చే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు. ఆయ న వెంట తహసీల్దార్ నాగదివ్య, ఎంపీడీఓ ఇందిర, ఎస్సై నాగుల ఉపేందర్, హౌసింగ్ పీడీ విజయ్‌సింగ్, ఏఈ రవిచంద్ర, శ్రీకాంత్, గణపతిరెడ్డి, అమరేందర్, శ్యామల సర్పమ్మ, పూలమ్మ, జయమ్మ, యాదగిరి ఉన్నారు.

ఆత్మకూరు(ఎం): మండలంలోని తిమ్మాపురం , రహీంఖాన్‌పేట గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లళ్ల నిర్మాణ పనులను సోమవారం కలెక్టర్ హనుమంతరావు పరిశీలించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో ఆయన మాట్లాడారు. నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సూచించారు. ఆయన వెంట హౌసింగ్ పీడీ విజయ్‌సింగ్, మండల ప్రత్యేకాధికారి రాజారామ్, ఎంపీడీఓ రాములు నాయక్, హౌసింగ్ ఏఈ రవిచంద్ర, డీటీ ఎండి షఫీయోద్దీన్, ఆర్ఐ వై. మల్లిఖార్జునరావు, వీఓఏ నిర్మల ఉన్నారు.

కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా బోధన

భువనగిరి : కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ బడుల్లో విద్య అందుతుందని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. సోమవారం భువనగిరిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు వాసవీక్లబ్ ఆధ్వర్యంలో నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. క్లబ్ అధ్యక్షులు బిజ్జాల మహేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో క్లబ్ అంతర్ జాతీయ అధ్యక్షుడు ఇరుకుల రామకృష్ణ, డీఈఓ సత్యనారాయణ, ఎంపీఓ నాగవర్ధన్‌రెడ్డి, ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు శ్రవణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల ఉసురు పోసుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం : చిరుమర్తి

రామన్నపేట: ప్రభుత్వం ఎరువుల కొరతను సృష్టించి రైతులు ఉసురు పోసుకుంటున్నారని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న మండలంలోని మునిపంపుల గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ కార్యకర్త మామిండ్ల కుమార్‌ను సోమవారం ఆయన పరామర్శించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటినుంచి నెలకు రూ.10వేల కోట్లు అప్పులు చేస్తుందని ఆరోపించారు. రైతులందరికీ రుణమాఫీ చేసి, రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు.సంక్షేమ పథకాల అమలులో కాంగ్రెస్ నాయకులు చేతివాటం ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు. సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు పోచబోయిన మల్లేశం, మాజీమార్కెట్ వైస్ చైర్మన్ కమ్మంపాటి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ గాదె పారిజాత ముకుందం, వేమవరపు సుధీర్‌బాబు, దోమల సతీష్, బైరెడ్డి కర్ణాకర్‌రెడ్డి, కొండూరు శంకర్, మామిండ్ల అశోక్, కర్నాటి ఉపేందర్, దోగిపర్తి జానకిరాములు, మామిడి పాండురెడ్డి, ఎడవెల్లి భిక్షం, ఎండీ ఆమేర్, జాడ సంతోష్, ఆవుల శ్రీధర్, క్రాంతి, మేడి రాజు ఉన్నారు.

సంక్షిప్త సమాచారం

ఎంపీడీఓ యాకుబ్‌నాయక్‌కు సన్మానం

రామన్నపేట : రామన్నపేట ఎంపీడీఓగా విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న బి.యాకుబ్‌నాయక్‌ను సోమవారం పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీఓ రవూఫ్‌అలీ, ఏపీఓ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఇసుక డంప్ సీజ్

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని కాచారం గ్రామంలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా నిల్వ చేసిన ఇసుక డంప్‌ను సోమవారం తహసీల్దార్ గణేష్ నాయక్ సీజ్ చేశారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కాచారం గ్రామంలోని తోయజ వెంచర్‌లో ఇసుక డంప్ చేశారని వచ్చిన ఫిర్యాదు మేరకు దాడులు నిర్వహించి 20ట్రిప్పుల ఇసుక డంపులను గుర్తించి సీజ్ చేసినట్లు తెలిపారు. ఇసుక లోడ్‌తో ఉన్న ఒక ట్రాక్టర్‌ను పట్టుకుని పోలీసులకు అప్పగించి కేసు నమోదు చేయించినట్లు తెలిపారు.

దళితబంధు నిధులు విడుదల చేయాలి

మోత్కూర్ : దళిత బంధు నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సోమవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బందెల శ్రీనివాస్, కూరెళ్ల ప్రశాంత్, చెడిపల్లి అజయ్, రాములు పాల్గొన్నారు.

గుర్తింపు లేని ఆస్పత్రులపై చర్య తీసుకోవాలి

భువనగిరిటౌన్ : గుర్తింపు లేని ప్రైవేట్ ఆస్పత్రులపై చర్య తీసుకోవాలని తీసుకోవాలని కోరుతూ డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ హనుమంతరావుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మల్లేష్, షేక్ రియాజ్, సోహెల్, సాజిద్ పాల్గొన్నారు.

రోడ్డు మరమ్మతులు చేపట్టాలని వినతి

రామన్నపేట : రామన్నపేట- అమ్మనబోలు రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని సీపీఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం అన్నారు. రోడ్డుకు మరమ్మతులు చేయించాలని కోరుతూ సోమవారం ఆర్ అండ్ బీ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గుండాల ప్రసాద్, నరేష్, వేముల అశోక్, గట్టు సుందర్, పుట్టల ఉదయ్, కొమ్ము ఉదయ్, గట్టు జ్యోతీబసు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలు తొలగించాలని..

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని వలిగొండ రోడ్డులో సర్వే నెంబర్ 176లోని నాలా స్థలాన్ని ఆక్రమించుకుని చేపట్టిన అక్రమ నిర్మాణాలను తొలగించాలని కోరుతూ బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం ఇరిగేషన్ శాఖ ఈఈ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్ , మున్సిపల్ కమిటీ అధ్యక్షురాలు కడారి కల్పనయాదవ్, నాయకులు ముత్యాల భూపాల్‌రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, వనం ధనుంజయ్య, వెంకటేశం, ఉప్పాగుల నాగరాజు, రమాకాంత్, పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీలు

మోత్కూరు : మోత్కూరులోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల, కళాశాలలో సీనియర్ సిటిజన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం వయో వృద్ధులపై వేధింపులు, నివారణ, సంరక్షణ అంశాలపై వ్యాస రచన పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శారద, అవిలుమల్లు, మనోహరాచారి, సూరోజు భాస్కరాచారి వెంకటస్వామి పాల్గొన్నారు.

జీఓ 282ను రద్దు చేయాలి

రామన్నపేట : ప్రభుత్వం తీసుకొచ్చిన 10గంటల పని విధానానికి సంబంధించిన జీఓ 282ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం సీపీఎం ఆధ్వర్యంలో జీఓ 282 ప్రతులను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జెల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి వెంకటేశం, వెంకట్‌రెడ్డి, సోములు, హనుమంత్, లెనిన్, నరేందర్ పాల్గొన్నారు.

బస్సులు కేటాయించాలి

భువనగిరి : ప్రభుత్వ పాఠశాలలకు బస్సులు కేటాయించాలని ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గ ప్రసాద్ అన్నారు. పట్టణ కేంద్రంలోని సోమవారం బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ, ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో నల్ల నరేందర్, లింగస్వామి, గాలయ్య, శాంతికుమార్, శ్రీకాంత్, మహేష్, రాకేష్, నరేష్, వెంకటేష్, నగేష్ పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

యాదగిరిగుట్ట రూరల్: యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంతో పాటుగా, మండలంలోని వంగపల్లి గ్రామంలోని ఎరువుల దుకాణాల్లో సోమవారం యాదగిరిగుట్ట డివిజన్ ఏడీఏ శాంతి నిర్మల, ఏఓ సుధారాణి తనిఖీలు నిర్వహించారు. దుకాణాల రిజిస్టర్లను, స్టాకు నిల్వలు, ధృవీకరణ పత్రాలను, ధరల పట్టిక బోర్డులను పరిశీలించారు. తనిఖీల్లో పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆధార్ కేంద్రం ప్రారంభం

భువనగిరి : ఆధార్ నవీకరణ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్లానింగ్ కో ఆర్డినేటర్ తిరుమల శ్రీహరి అన్నారు. పట్టణంలోని హన్మాన్‌వాడలో ప్రభుత్వ పాఠశాలలో సోమవారం ఏర్పాటు చేసిన ఆధార్ కార్డు నవీకరణ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు, ఆధార్ నవీకరణ జిల్లా సమన్వయకర్త రూపాని మహేష్, ఆపరేటర్ అబ్దుల్ రహీం పాల్గొన్నారు.

నిధులు మంజూరు చేయాలి

భువనగిరిటౌన్ : దళితవాడల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్ సోమవారం ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డిని కలిసి వినతిప్రతం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఇంనాయకులు ఉడుత రమేష్, కుర్మ సుధాకర్, ఇష్తాకర్, కరుణాకర్,పరశరామ్, శ్రీను, షఫీ ఉన్నారు.

చర్య తీసుకోవాలని వినతి

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని వీరుల చెరువుకు సమీపంలో ప్రభుత్వ భూమిలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణం చేస్తున్న వ్యక్తిపై చర్య తీసుకోవాలని బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం ఎంపీడీఓ రాములు నాయక్‌కు, డిప్యూటీ తహసీల్దార్ ఎండీ షఫీయోద్దీన్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్, అబ్బయ్య, సత్యనారాయణ, వెంకటయ్య, నరేష్, ప్రశాంత్, నరసింహ పాల్గొన్నారు.